# శత్రువిజయం

## మాడుగుల కృష్ణకుమారి




దాదాపుగా ఓ ఆర్నెల్ల నుంచి సుబ్బారావు బద్రం కల్సి ఆలోచించినా విడి విడిగా ఆలోచించినా కూడా వాళ్ల ప్రోబ్లంకి సొల్యేషన్ లభించలేదు తలకాయలు పగలకొట్టుకున్నా జుట్టు పీక్కున్నా కూడా రవ్వంత క్లూ దొరకలేదు కానీ ఫలితంగా ఇద్దరితలలు బుర్ర బద్దలయ్యాయి

అసలు వాళ్లకీ సమస్య ఆర్నెల్లనాడు తమ ఆఫీసులో మధు కొత్తగా ట్రాన్స్ఫర్ అయి వచ్చిన నాటి నుంచి మొదలయ్యింది

ఆఫీసుకు కరెక్టు టైముకే వస్తున్నాడు ఎప్పుడు నలగని బట్టలతో చెదరని చిరునవ్వుతో తప్ప ఏనాడూ దిగుళ్లు బాధలు వున్నట్లుగా కన్పించలేదతడు వాళ్ల కళ్లకు

ఓ వేళ బ్రహ్మచారేమో అన్న అనుమానం వచ్చింది కానీ సర్వేలో కాదని ఏడాదిన్నర కొడుకు కూడా వున్నాడని తెల్సింది

కానీ ఇదెలా సాధ్యం అన్నదే వాళ్ల ఆలోచన

ఏదో గుట్టు చప్పుడు కాకుండా పని చేసుకు పోతున్న తమ మీద కొరుచుట్టు మీద- రోకటి పోటులా వచ్చిపడ్డాడు ఈ మధు

ఈ సమస్యని ఛేధించటాన్కి తమ ఇద్దరి శాయ శక్తులు చాలవని టాప్ లెవెల్లో ఆలోచించి ఎవరన్నా ఎ ఐ డి ని అపాయింట్ చెయ్యాలని అనుకొన్నారిద్దరు

అలాటి మనిషికోసం వేట మొదలుపెట్టి చివరకు ఆఫీసుప్యూన్ హరిచ్చంద్రుడ్ని అపాయింట్ చేశారు

ఓ వారం రోజుల్లో పరిష్కరిస్తానని చెప్పాడు మాట తప్పని హరిచ్చంద్రుడు అయినప్పటికి ఆశ చావక ఓసారి మధుని ఇంటర్వ్యూ చేశారు జతగా

మీరు ఆఫీసుకు ఇన్టైముకు ఎలా రాగల్గుతున్నారు?

ఆఫీసయ్యాక మీకు ఇంటిదగ్గర పనేమి వుండదా?

మీరు జీవితంలో ఇంత ఆనందంగా ఎలా వుండగల్గుతున్నారు

మీరు ఇలా వుండటాన్కి కారణాలు వివరించ గలరా?

ఆన్ని ప్రశ్నలకు సమాదానాలు వాళ్ళు వూహించని విదంగా వచ్చాయి మదు చెపుతున్న సమాదానాలు విన్న బద్రానికి తన విషయం గుర్తుకు వచ్చింది

ఆఫీసు వదలగానే ఆదరాబాదరాగా ఇల్లు చేరిన బర్తను చూసి

ఏం ఇంత ఆలస్యంగా తగలడ్డారు?? తల పగిలిపోతోంది ముందు కాస్త కాఫీ తగలెయ్యండి నా ముఖాన అంది గుర్రుమని చూస్తూ అలివేలు

అయిపోయింది ఇదిగో అని వణికిపోతూ బట్టలయినా మార్చుకోకుండా ముందు కాఫీ తయారు చేసి బార్యకిచ్చాడు

బట్టలు మార్చుకోడానికి గదిలోకి వెళ్ళబోతున్న అతణ్ణి చూసి కెవ్వుమంది అలివేలు

ఏమయింది? అనడిగాడు గాబరాగా

చిన్నది ఆ గదిలో అంటు వన్ అండ్ టు పోంట్సి చూపించింది బార్య

చచ్చినట్టుగా అక్కడంతా క్లీన్ చేసి రూమ్ కడిగి వంట ప్రయత్నంలో పడ్డాడు

వంట గది సర్దుకుని పడగ్గది చేరుకొనేసరికి రాత్రయింది

ఆనవాయితిగా బార్యామణి పాదసేవ పావుగంట సేపు

మళ్ళీ తెల్లవారు ఝామునే లేచి ఇంటి పని మొదలు

తన కార్యక్రమాల్లో ఏ ఒక్కదానికి బిన్నంగా జరిగినా ఇంటి పరిస్థితి గురించి ఆలోచించడం అనవసరం

అలివేలు కాపురానికి వచ్చిన నాటి నుంచి బద్రం జాతకం ఇలా మారిపోయింది ఇంచుమించుగా సుబ్బారావు పరిస్థితి అంతే

బద్రానికయితే బార్యా పిల్లలు మాత్రమే

సుబ్బారావుకి అత్త – మామలు కూడా వున్నారు

అందుకే ఆఫీసులో ఇద్దరికి జతకుదిరింది ఒకరి కష్ట సుఖాలు మరొకరికి చెప్పుకొని మనసు సేద తీర్చుకుంటారు

ఇంటి చాకిరితో యిలా కష్టపడుతున్న తమ మీద ఒక్కరికి కూడా ఎందుకు సానుభూతి చూపరో వాళ్ళకి ఎంత ఆలోచించినా అర్థం కాదు

బస్ చార్జీలకు తప్ప తమ దగ్గర పైసావుండటాన్కి వీల్లేదు బర్త పోస్టుతో పాటు పని మనిషి చాకలి వంట మనిషి పోస్టులు కూడా తాము నిర్వర్తిస్తున్నామని తెల్సికూడా నోరు మెదపలేని స్థితి తమది

తమ విషయాల గురించి ఎవ్వరికి తెలియకూడదని ఎంతగా జాగ్రత్తపడ్డా అందరికి తెలిసిపోయి అలుసయిపోయింది

తమతోపాటుగా పని చేసే మిగిలిన వాళ్ళు తమని ఏ ఏ పేర్లతో ఎలుస్తారో వాళ్ళిద్దరికి బాగా తెలుసు

కక్కలేక మింగలేక అవస్థ పడుతున్న వాళ్ల అవస్థ మరింత పెంచటాన్కా అన్నట్టుగా ఈ మధు వచ్చాడు

హరిచ్చంద్రుడు తెచ్చే న్యూస్ కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారిద్దరూ రానే వచ్చాడు చెప్పనే చెప్పాడు మధు అన్యోన్య దాంపత్యానికి వుదాహరణలు కొన్ని మచ్చుకి

తమసాటి వాడయిన మదు కాపురం మూడు పువ్వులు – ఆరుకాయలుగా వుండటం వాళ్ళిద్దరిలో తీవ్రమయిన అసంతృప్తిని కల్గిస్తోంది

ఏరా చంద్రుడు అందుకు కారణం ఏమి టంటావు? అనడిగాడు వాడ్ని దీనంగా ఇద్దరు

సమాదానం నన్ను చెప్పమంటారా? అన్న మధు వైపు ఆశ్చర్యంగా చూశారు

మనం డబ్బు పెట్టి కొనుక్కున్న వస్తువు అయినా డబ్బిచ్చి పెట్టుకున్న మనిషి నయినా వుపయోగించుకుంటాం మిమ్మల్ని మీ బార్యలు కొనుక్కున్నారు మీలా నన్ను నా బార్య కొనుక్కో లేదు నేనామెకు అమ్ముడు పోలేదు అందుకే మా మధ్య ప్రేమాభిమానాలతో మా కాపురం హాయిగా సాగుతోంది కానీ మీరో–

ఆ బద్రంగారు వాతికవేలకు అమ్ముడుబొయ్యారండి ఈ సుబ్బారావుగారు యాబైవేలకండి అందుకే ఆర బార్యలు అర్ని బాగా ఇనుక చింతఎండు పెట్టి తోమినట్టుగా తోముతున్నారు ఇంటికాడ" అన్నాడు హరిచ్చంద్రుడు అబద్ధం చెప్పటం ఇష్టం లేక

చూశారా ఫ్రెండ్స్ కట్నం కోరని బర్తగా బార్య మనసులో ప్రేమను సంపాదించుకోవాలి కానీ–

వేలకు వేలు కట్నం గుంజి బార్య మనసులో నా బర్తను నేను డబ్బుపెట్టి కొనుక్కున్నాను అన్న అబిప్రాయం ఏర్పరిచిన నాడు మీ జీవితాలు యిలాగే వుంటాయి'

ఇదే నా జీవితంలోని టాప్ సీక్రెట్ కాదు కాదు నేను సాదించిన బర్త విజయం అని చిరునవ్వుతో చెపుతూన్న మదువైపు

నోరు తెరుచుకుని చూస్తుండిపోయారు మిత్రులిద్దరూ ☐



# న్యాయపీఠం



బి.బి.రావు. ఎమ్.ఎ.ఎల్ఎల్.బి.

## తండ్రిని కూతురు పోషించాలి

డాక్టర్ విజయ మహారాష్ట్రలోని కళ్యాణ్‌లో ప్రాక్టీస్ చేస్తున్నది ఆమెకు పెళ్ళి అయినది ఆమె తండ్రి కాశీరావ్ కాశీరావ్ మొదటి బార్య వలన విజయ కలిగినది కాశీరావ్ మొదటి బార్య మరణించినది తను పోషించుకోలేని స్థితిలో ఉన్నందున తన పోషణ నిమిత్తం నెలకు రు 500/ చెల్లించాలని కూతురు డాక్టర్ విజయమీద మేజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని సెక్షన్ 125 క్రింద దావా వేసాడు కాశీరావ్ ఈ సెక్షన్ క్రింద కూతురుమిద తండ్రి దావా వేయడం చెల్లదని విజయ తరఫు లాయర్ వాదించారు కాని ఈ వాదనను మేజిస్ట్రేట్ త్రోసిపుచ్చారు తండ్రికి ప్రతి నెలా రు 500/ బరణం చెల్లించవలసినదని డాక్టర్ విజయను మేజిస్ట్రేట్ ఆదేశించారు ఈ ఆర్డర్‌పై విజయ బొంబాయి హైకోర్టుకు రివిజన్ పిటిషన్ పెట్టుకున్నది కాని హైకోర్టువారు కూడా తండ్రి పోషించుకోలేని స్థితిలో ఉన్నాడు కనుక వివాహం అయిన కూతురు తండ్రిని పోషించాలి కనుక బరణం చెల్లించాలని తీర్పు చెప్తూ రివిజన్ పిటిషన్ డిస్మిస్ చేసారు ఈ తీర్పుపై డాక్టర్ విజయ సుప్రీమ్ కోర్టుకు అప్పీలు పెట్టుకున్నది 125(1) సెక్షన్ ప్రకారం ఎవరైనా తన బార్యను పోషించడానికి నిరాకరించినా తన మైనర్ పిల్లలను పోషించక పోయినా అంగ వికలులైన తన పిల్లలు మెజారిటీ తీరినప్పటికీ వారిని పోషించనట్లయితే లేదా తండ్రినిగానీ తల్లిని గానీ పోషించడానికి నిరాకరించినా అతను ప్రతి నెలా ఐదు వందల రూపాయిల వరకు బరణం చెల్లించవలసినదని మెజిస్ట్రేట్ ఆదేశం జారీ చేయవచ్చు ఈ సెక్షన్ క్రింద కూతురు కూడా తండ్రికి బరణం చెల్లించాలని సుప్రీమ్‌కోర్టు 1987 లో తీర్పు చెప్తూ డాక్టర్ విజయ అప్పీల్‌ను కొట్టి వేశారు 1982 లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కూడా ఈ విదంగా తీర్పును ఇచ్చారు ఈ తీర్పును సుప్రీమ్ కోర్టువారు ఆమోదించారు ☐